## యోగము - జూదము

పేకాటలో గెలవాలంటే పై పుస్తకం చదివి తీరాలి పేకాటను గురించి అన్ని విషయాలు యిందులో ఉన్నాయి. రు 10/- M.O. చేయండి. V.P. లేదు.

Dr. గోరంట్ల మదనమోహనరావు, M.A.Ph.D.,
తిమ్మసముద్రం(P.O.)వయా సంతరావూరు,
అద్దంకి తాలూకా, ప్రకాశం జిల్లా.



డా పి.వి.కె రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్,



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం వల్లమూల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, దీర్ఘ వసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, ఉత్తరద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700




## అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు, థియేటర్స్, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ బ్యాంకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

SUPREME CORPORATION (Bankers)
F. 15, 'EVEREST' 7th Floor, Near Famouscine Laboratory,
Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.







రాజారావ్ ఆఫీస్ నించి ఇంటికొచ్చేసరికి శారద పెరట్లో గోడమించి పక్కవాటా వేపు చూస్తోంది — భర్తని చూడగానే పరుగుతో వచ్చి ఫ్లాస్కులోని 'టీ' కప్పులోకి పోసి అతని కందించింది.

"ఇదిగో ... మన పక్కింట్లో ఎవరో దిగారు చూసారా ?" అంది ఆనందంగా.

"ఏ పక్కింట్లో ?"

"అదేనండి మన పక్కవాటాలోకి"

"ఓహో... అయితే నీకు కంపెనీ దొరికిందన్నమాట..."

"ఆవిడ్ని చూస్తే బాగా కలివిడిగా వుండేట్లే వుంది. ఇంతకు ముందు పెరట్లో పని చేసుకుంటూంటే గోడమించి తనే పలకరించింది. ఇంకా సేపట్లో మనతో పరిచయం చేసుకోవడానికి తమ భార్యాభర్తలిద్దరూ వస్తున్నామని కూడా చెప్పింది."

"ఇప్పుడా ?"

1 "అవును"

"అలాగైతే ముందు మనం రెడీగా వుండటం మంచిది. ఇంతకూ వాళ్ళకి పిల్లా, పాపా ఎవ్వరూ లేరా ?"

"ఊహూఁ... వాళ్ళ పెళ్ళి మధ్యనే అయిందిట. మీరే పేపరో పుచ్చుకుని తిరగేస్తుండండి— నేనేదైనా టిఫినేర్పాట్లు చూస్తుంటాను..." వంటింట్లో కెళ్ళిపోయింది శారద. ఎదురుగా టీపాయ్ మీదున్న ఓ వీక్లీ సందుకు పక్కనే కూలబడ్డాడు రాజారావ్.

'వాళ్ళొచ్చేసరికల్లా టిఫిన్, కాఫీ సిద్ధం చెయ్యాలి' చకచకా ఆ పన్ని పూర్తిచేసుకో సాగింది శారద. ఆమె ఆలోచన్లు మాత్రం పక్కవాటా దంపతుల చుట్టూనే తిరుగుతున్నాయ్.

ఆమెకిలాగానే అతన్లో కూడా హుషారు పాలెక్కువేనేమో ! ఇహ వచ్చిరాగానే ఇద్దరూ గడగడా మాట్లాట్టం ప్రారంభిస్తారేమో !


హఠాత్తుగా ఆమెకి స్ఫురించలేదు తామిద్దరూ కపర్ది ఇంటికెళ్ళినప్పటి సంగతి గుర్తుకొచ్చింది.

కొత్తగా కాపురం పెట్టిన సందర్భంలో తామిద్దర్నీ వాళ్ళింటి కాహ్వానించాడు కపర్ది. కపర్ది రాజారావ్‌కున్న ముఖ్యస్నేహితుల్లో ముఖ్యుడు !

ఆరోజు తనెంతో పసువుగా ప్రవర్తిం

# వింత రోగం

వేదగిరి రాంబాబు




చింది వాళ్ళతో అంతే! తిరిగి ఇంటికి రాగానే పెద్ద దుమారం!

'ఇవాళేకదా వాళ్ళతో పరిచయమైంది. సిగ్గు ఎగ్గు లేకుండా వాళ్ళముందలా తెగ వాగేయడానికి కర్మం వుండొద్దూ? ఆవిడ ...డు ఎంత అణకువగా, ముచ్చటగా ఎలా ...వుందో! అక్కడున్నంతసేపూ నీ ప్రవర్త...కి సిగ్గుపడి చచ్చిపోయాను. మళ్ళీ ఎవరి దగ్గరైనా ఇలా ప్రవర్తించావంటే బావుండదు. ముఖ్యంగా మొగాళ్ళముందు ...' ఇష్టంవచ్చినట్లు దులిపేసాడు రాజారావ్. తనాపూట అన్నంకూడా తినకుండా బాధ పడింది.

పిళ్ళముందు కాస్త మితంగా మాట్లాడాలి. లేకపోతే మళ్ళీ లేనిపోని గోల...

ఇలా ఆలోచిస్తూనే రాబోయే అతిథుల కోసం టిఫిన్, కాఫి సిద్ధం చేసేసరికి అర గంట పట్టింది. ఈ అరగంటలోనూ ఒక వేళ వాళ్ళొచ్చేసారేమోనన్న అనుమానంతో ఏ నాల్గైదుసార్లో హాల్లోకెళ్ళి తొంగి చూసొచ్చింది. ఆమె వంటింటి పని పూర్తి చేసుకుని హాల్లోకి రావడం, వాళ్ళు గుమ్మం లోకి అడుగు పెట్టడం ఒకేసారి జరిగింది.

"వాళ్ళొచ్చేసారండి..." వాళ్ళని చూస్తూనే గబగబా భర్త దగ్గరకొచ్చి నెమ్మదిగా చెప్పింది శారద.

"రండి...రండి..." చటుక్కున చేతిలో వున్న పుస్తకాన్నెదురుగా వున్న టీపాయ్ మీద పడేసి, లేచి వాళ్ళు నాహ్వానించాడు రాజారావ్.

"నా పేరు ఈశ్వర్. ఈమె నా భార్య— మయూరి. మీ ప్రక్క పాటాలో కివాళే అద్దెకి దిగాం..." తమని పరిచయం చేసుకుంటూ అన్నాడతను.

"మీ మగవాళ్ళ పరిచయాలిప్పుడవుతున్నాయిగాని మా పరిచయాలెప్పుడో అయ్యాయ్!" శారదవేపు చూసి చిన్నగా నవ్వుతూ అంది మయూరి.

జవాబుగా తనూ చిన్నగా నవ్వి లోపలి కెళ్ళబోయింది శారద.

"ఏమండోయ్! మీరు కాఫీ, టిఫిన్లాంటి ప్రయత్నాలేమీ చెయ్యొద్దు. ఇప్పుడే ఆకార్య క్రమాలన్నీ పూర్తి చేసుకుని వస్తున్నాం. కాసేపు మీరు కూడా వచ్చి ఇలా కూర్చున్నా రంటే సరదాగా కబుర్లు చెప్పుకుందాం" సోఫాలో భర్త పక్కనే కూలబడుతూ చటుక్కునాగి శారదతో అంది మయూరి.

"అలాగేలెండి..." ఆమె పిలుస్తున్నా కూడా వినిపించుకోకుండా లోపలికెళ్ళి పోయింది శారద.

"మా పెళ్ళై ముచ్చటగా మూడు నెలలైంది. ఈమె కాపురానికొచ్చిమో ఇంకా నెలకూడా కాలేదు. అప్పుడే ఇది రెండో ఇల్లు!" రాజారావ్‌తో చెపూ మయూరి వేపు చూసి నవ్వాడీశ్వర్.

"ఇంతకు ముందు మీ రొక్కరే కాబట్టి ఆ ఒంటి గదిలో వుండగలిగేవారు. ఇద్దరికి ఆ రూమెలా సరిపోతుంది? అందుకే వెంటనే మరో ఇల్లు చూడమని చెప్పాను. తప్పాండి?" రాజారావునే సూటిగా ప్రశ్నించింది మయూరి.

"అబ్బే... తప్పెందు కవుతుంది...?" ఏమనాలోతెలీక గబుక్కునసేశాడు రాజారావ్.

"మరిప్పుడు చూడండి ఇళ్ళు మారడం నా హాబీ అయినట్టు మాట్లాడుతున్నారు!" భర్తమీద ఫిర్యాదు చేసింది.

"ఇళ్ళు మారడం కాదు నీ హాబీ మొగుడితో పోట్లాడ్డం..."

"సర్లెండి— ఏదో ఒకటి! మనం ఇక్కడి కొచ్చింది వాళ్ళతో పరిచయం చేసుకోడానికి గాని మన కీచులాటలు వాళ్ళముందు ప్రదర్శించడానిక్కాదు."

ఇంతలో టిఫిన్ ప్లేట్ల 'ట్రే' తో హాల్లోకొచ్చింది శారద.

"ఏంటండీ ఇదంతా! మేమొస్తున్నట్లు ముందే చెప్పడం తప్పై పోయిందను

కుంటానే!'' టిఫిన్ ప్లేట్స్‌ని వాళ్ళ ముందున్న టీపాయ్‌మీద సర్దుతున్న శారదని చూసి నొచ్చుకుంటూ అంది మయూరి.

''అబ్బే...ఏంలేదు...'' మొహమాటంగా జవాబిచ్చింది శారద.

''ఏంలేదంటారేంటండీ -స్వీటు, హాటు రెండూ తీసుకొచ్చి మా ముందు పడేసి! వచ్చినప్పట్నించీ ఎంతో సరదాగా అలా గల గలా మాట్లాడేస్తున్న మయూరిని చూస్తుంటే రాజారావ్‌కి ముచ్చటేస్తోంది.

''పరేదు తీసుకోండి...'' అన్నాడామె వేపుచూసి నవ్వుతూ.

''మరి మీకు?'' మూడు ప్లేట్లుతెచ్చి వాళ్ళ ముగ్గురి ముందూ సర్ది, తనెళ్ళి లోపలి గుమ్మం దగ్గర నిలబడ్డ శారద నాశ్చర్యంగా చూస్తూ అడిగాడీశ్వర్.

''తర్వాత తీసుకుంటాలెండి...'' సిగ్గు పడిపోతూ జవాబిచ్చిందామె. ఆమె అణకువ, నమ్రత, మితసంభాషణం-ఎంతో ఆకర్షించాయ్ ఈశ్వర్‌ని. తనకి తెలీకుండానే ఆమెని తనభార్యతో పోల్చుకోసాగాడు. ఇద్దరి మధ్యా ఎంత వ్యత్యాసం!

''పోనీ...రండి...ఇలా వచ్చికూర్చోండి. అక్కడ నిలబడ్డా రెందుకు?'' నవ్వింది మయూరి.

''పర్లేదులెండి...'' అక్కడ్నించి కదల కుండానే జవాబిచ్చింది శారద. మయూరి ఆశ్చర్యంతో ఒకసారి ఆమెని, రాజారావ్‌ని మార్చిచూసింది. రాజారావ్‌కి పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. అతనికి శారద మీద విపరీతమైన కోపం వచ్చింది.

''రా శారదా! ఇలావచ్చికూర్చో'' బల వంతాన కోపాన్నణచుకుంటూ అన్నాడు.

''మీరు మాట్లాడు తూండండి. ఇప్పుడే వస్తా...'' లోపలి కెళ్ళిపోయింది శారద. ఆమె ప్రవర్తన మయూరికెంతో వింతగా వుంది. తమ ముందుకు రావడానికే ఆమె అంతసిగ్గెందుకు పడుతోందో అర్థంకాలేదు. ఒకవేళ తనందాన్ని చూసి ఈశ్వర్ వెనక బడతాడని భయమా? లేకపోతే రాజారావ్‌కి అనుమానం జబ్బుందా?...

మౌనంగా టిఫిన్ తినసాగింది.

— టిఫిన్ తినగానే కాఫీలు తెచ్చి మళ్ళా లోపలి గుమ్మం గడపదగ్గరకెళ్ళి నిలబడింది శారద.

''అన్నట్టు రేపురాత్రికి మా ఇంట్లోనే

# వింత రోగం

మీఇద్దరి భోజనం'' హఠాత్తుగా అంది మయూరి.

''ఎందుకూ?'' ఆశ్చర్యంగా అడిగాడు రాజారావ్.

''రేపు నా బర్త్‌డే...'' సిగ్గుపడిపోతూ అందామె.

''భారీ ఎత్తునేర్పాట్లు చేసాం కార్యక్రమాల్ని'' గట్టిగా నవ్వుతూ అన్నాడీశ్వర్.

''భోజనం కాకుండా ఇంకా ఏమైనా కార్యక్రమాలున్నాయా?'' అడిగాడు రాజారావ్.

''భోజనాలు కాగానే కాసేపు కబుర్లు. తర్వాత సినిమా. సినిమాక్కూడా వస్తున్నారు మీరు మాతో!'' ఖచ్చితంగా అంది మయూరి.

అంత తొందర్లోనే అంతగా కలిసిపోయే మయూరి మనస్తత్వానికి ముగ్ధుడై పోయాడు రాజారావ్. ఆమె హుషారుని చూస్తుంటే అతనికో కొత్త హుషారు పుట్టుకొస్తోంది.

''భోజనానికైతే ఫర్లేదుకానీ సినిమా అంటే మా హోం డిపార్ట్‌మెంట్ పర్మిషన్ ముందు తీసుకోవాలి మీరు'' శారదవైపు తిరిగి నవ్వుతూ అన్నాడు రాజారావ్.

''ఏం? మీకు సినిమాలు చూట్టం ఇష్టంలేదా?'' శారద నడిగింది మయూరి.

''పెద్దగా ఇష్టం లేదండి...'' సిగ్గు పడిపోతూనే నెమ్మదిగా జవాబిచ్చిందిశారద.

''ఇష్టముండి మాత్రం లాభమేంటి లెండి! మన ఆడవాళ్ళకి స్వాతంత్ర్య మెక్కడుంది గనక! మగవాళ్ల అభిరుచుల్ని బట్టి మారాల్సిందేగా. నా మట్టుకు నన్ను చూడండి. నాకు సినిమాలు చూట్టమంటే ఎంతో ఇష్టం. మా వారికి సినిమాలంతగా గిట్టవ్. అంతే! పెళ్ళయిన తర్వాత నేను కూడా సినిమాలు చూట్టం తగ్గిపోయింది'' ఈశ్వర్ వేపు చూసి నవ్వింది.

''సరిపోయింది మళ్ళీ ప్రారంభించావ్ నామీద దండయాత్ర''

''మరేం భయపడకండి. ఇప్పుడు నా కంత ఓపిక లేదు. ఇందాక మేం చెప్పిన ప్రోగ్రామ్‌ని ఫిక్స్ చేశామండి. మీ రిద్దరూ కాదనడానికి వీల్లేదు. మరి మళ్ళీ రేపొస్తాం. ఇంకా ఇంట్లో ఎక్కడిసామాన్లను అక్కడే వుంది. సర్దుకోవాలి. వస్తా మండి'' లేచి నిలబడింది మయూరి.

''అలాగే! రేపురాత్రికి మేం మీ అతిథులం. మీ రేరకంగా మర్యాదలు చేసినా స్వీకరించగలవారం'' నవ్వుతూ అన్నాడు రాజారావ్.

''థాంక్ యు...'' మయూరి, ఈశ్వర్ వాళ్ల వాటాలోకి వెళ్ళిపోయారు.

''నీకు మరీ మంచీ మర్యాదలు తెలీకుండా పోతున్నాయ్'' వాళ్ళు వెళ్ళగనే భార్యవేపు కోపంగా చూస్తూ అన్నాడు రాజారావ్.

''నేనేం చేసేనండీ?'' అతని కోపమర్థం కాక ఆశ్చర్యంగా అడిగింది శారద.

''ఏం చేశావా? ఇంటి కెవరైనా వస్తే వాళ్ళతో కాస్త సరదాగా మాట్లాట్టంకూడా తెలీదా? సిగ్గు లొలకపోస్తూ పోయి అక్కడెక్కడో నిలబడతావేం— నేనేదో గిరిగీసి నిలబెట్టినట్టు! ఛీ. ఛీ చెపుకుంటే సరి పోదు సంస్కార ముంటే ఆమెతో నిన్ను పోల్చి చూసుకుంటూ సిగ్గుతో చచ్చి పోయాను...'' అతని మాటలకి కోపం రాలేదు నవ్వొచ్చింది శారదకి.

''ఆరోజున సరదాగా మాట్లాడితే అలా అన్నారు. ఈ రోజున కాస్త ముభావంగా వుంటే తననేదో అవమాన పరిచినట్టు ఇలా మాట్లాడుతున్నారు! ఎలా ప్రవర్తించినా తప్పే. ఏం మగాళ్ళో!'' మారు మాట్లాడ కుండా టిఫిన్ తిన్న ప్లేట్లు, గ్లాసులు పుచ్చుకుని పెరట్లోకి వెళ్ళిందల్లా పక్క వాటాలోంచి ఈశ్వర్ మాటలు వినబడు తుంటే నిలబడి పోయింది.

''ఇవాళేకదా వాళ్లతో పరిచయమైంది సిగ్గూ ఎగ్గూ లేకుండా వాళ్లతో అలా తెగ వాగేయడానికి అర్థముందయ్యా? ఆవిడ చూడు వింత అణకువగా ఎలా వుందో! అక్కడున్నంతసేపూ నీ ప్రవర్తనతో చచ్చాను. మళ్లీ ఎవరి దగ్గరైనా ఇలా ప్రవర్తించావంటే బావుండదు. ముఖ్యంగా మొగవాళ్ల ముందు...''

'హుం... వీళ్లదెంతో ముచ్చటైన దాంపత్యమనుకున్నాను. వీళ్ల దాంపత్యానికీ ఈ వింతరోగం పట్టిందన్నమాట!' చిన్నగా నిట్టూర్చి తన పన్లో మునిగిపోయింది శారద.